




# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం | 21 | ఆగస్టు | 2023 | పేజీలు : 8




## భక్తుల కొంగుబంగారం కోటి పడగల సంతాన

# నాగదేవత

**నేడే నాగుల పంచమి నాగమ్మ జాతర**


**జాతరకు భారీగా తరలిరానున్న భక్తజనం**

**సర్వాంగసుందరంగా ముస్తాబైన నాగదేవత ఆలయం**

సిద్దిపేట, ఆగస్టు 20, మనం న్యూస్ ప్రతినిధి: కోరి కొలిచిన వారికి కోరిన వరాలు ఇచ్చే కోటి పడ గల సంతాన నాగ దేవత. శ్రావణమాసం నాగుల పంచమి సందర్భంగా సోమవారం భక్తులకు దర్శ నం ఇవ్వనుంది. సిద్దిపేట పట్టణ శివారు లోని గాడిచెర్లపల్లి వద్ద కొలువుదీరిన కోటి పడగల సంతాన నాగదేవతకు ప్రతి ఏటా ఆలయంలో శ్రావణమాసం నాగులపం చమి సందర్భంగా నాగమ్మ జాతరను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఆలయ వ్యవస్థాపకుల కంకణాల దశరథం స్వామి ఆధ్వర్యంలో నాగమ్మ జాతర కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ జాతరకు సిద్దిపేట జిల్లాతోపాటు హైద రబాద్, సిరిసిల్ల, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్‌తోపాటు వివిధ జిల్లాల నుండి, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి నాగదేవత దర్శనం కోసం భక్తులు వేలాదిగా మిగతా 2లో..

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డు అందుకున్న సతీష్

**మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**



6 లో

# సంపూర్ణ ఆరోగ్యానికి రన్నింగ్ చేయాలి

**-రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హాఫ్ మారథాన్**

**-పోలీస్ కమీషనర్ శ్వేత**

సిద్దిపేట, ఆగస్టు 20, మనం న్యూస్ ప్రతినిధిః మనిషి జీవన శైలిలో భాగంగా రన్నింగ్, వాకింగ్, యోగా ఒక భాగంగా చేసుకోవాలని సిపి శ్వేత అన్నారు. ఆది వారం రోజున హాఫ్ మారథాన్ సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి రంగనాయక సాగర్ ప్రాజెక్టు వరకు 21కె, 10 కె హాఫ్ మారథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు ప్రతి సంవత్సరం హాఫ్ మారథాన్ నిర్వహిస్తామని ప్రకటించడం హర్షనీయమన్నారు. సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి వారం, నెలలో 5కె, 10కె, 21కె కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తామన్నారు. అన్ని రోగాలకు విరుగుడు రన్నింగ్, వాకింగ్, యోగా సైక్లింగ్ మిగతా 2లో..



## భక్తుల కొంగుబంగారం కోటి పడగల సంతాన

# నాగదేవత



మొదటి పేజీ తరువాయి..

తరలివస్తారు. ఈ నేపథ్యంలో కోటిపడగల సంతాన నాగదేవత ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేయడంతో పాటు, పెద్ద సంఖ్యలో జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు

### ప్రత్యేక పూజలు

నాగుల పంచమి నాగమ్మ జాతర సందర్భంగా నాగదేవత ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తెల్లవారుజామున అమ్మవారికి బోనాల సమర్పన, అఖండ హారతి, ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయంలో ప్రత్యేకంగా ప్రతిష్టించిన నాగలోక రక్షకుడైన వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

### ఆధ్యాత్మికతకు నిలయం

కోటి పడగల సంతాన నాగదేవత ఆలయం ఆధ్యాత్మికతకు, భక్తి భావానికి నిలయం. సుమారు 35 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ ఆలయంలో నాగ దేవత ఏకశిలా విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తుల కోరిన కోరికలు తీరుస్తుంది. వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పాలరాతి శివ లింగం, పంచముఖ ఆంజనేయ స్వామి నవగ్రహ దేవాలయాలు ఇక్కడ ప్రసిద్ధి.

### ఆలయ చరిత్ర

సిద్దిపేట పట్టణంలోని నాసర్‌పురాకు చెందిన కంకణాల (ఇటుక) దశరథం పట్టణ శివారులోని గాడిచెర్లపల్లి గ్రామం వద్ద ఇటుక వ్యాపారం చేస్తుండేవాడు. తాను పని చేసే చోట వేప చెట్టు ఉండేది. అదే చెట్టు మొదట్లో ఒక నాగుపాము పుట్ట ఉండేది. అలసిపోయినప్పుడల్లా సేద తీరేందుకు ఆ చెట్టు కిందకు వెళ్లేవాడు దశరథం. తాను నిద్ర పోయినపుడు ఓ పాము వచ్చి అతని తలవద్ద పడగ విప్పి ఆడేది. దీన్ని గమనించిన అక్కడి పనివాళ్లు పలుమార్లు దశరథంకు ఈ విషయం చెప్పారు. ఆ తర్వాత కొద్ది రోజులకు ఇటుక బట్టీల వద్ద ఆయన వెటు వైపు వెళ్లినా పాము ఆ దిశగా ఆయన వెంట వచ్చేది. ఒకరోజు కలలో నాగదేవత కనిపించి తనకు వేపచెట్టు ఉన్న ప్రాంతంలో ఆలయం నిర్మించాల్సిందిగా కోరింది. ఐతే తాను చాలా కాలంగా సంతానం కోసం ఎదురు చూస్తున్నానని, తనకు సంతానం కలిగితే సంతాన నాగదేవత పేరుతో ఆలయాన్ని నిర్మిస్తానని దశరథం అమ్మవారిని వేడుకున్నాడు. కొద్ది కాలంలోనే దశరథంకు కూతురు పుట్టడంతో నాగతులసి అని తన కూతురుకు పేరు పెట్టుకొని ఆ వెంటనే నాగదేవత ఆదేశించినట్లుగానే కోటి పడగల సంతాన నాగదేవత పేరుతో ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించారు. తన వ్యాపారాన్ని వదిలిపెట్టి పూర్తిగా ఆధ్యాత్మికత వైపు మరలిపోయాడు. కొద్ది రోజుల తర్వాత ఆయనకు తీవ్ర అనారోగ్యం ఏర్పడింది. ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో ఆసుపత్రిలో చేరిన కంకణాల దశరథం బ్రతకడం కష్టమని ఇంటికి తీసుకువెళ్లమని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. చేసేదేమీ లేక ఆయనను ఇంటికి తీసుకువచ్చారు. అప్పటికే ఆయన పూర్తిగా స్పృహ కోల్పోయి విషమ పరిస్థితుల్లో ఉన్నాడు. ఆ సమయంలో ఆయన కొన్ని గంటల పాటు చలనమే లేకుండా ఉండిపోయాడు. ఆ తర్వాత నిద్రలో నుంచి లేచినట్లుగా లేచి కూర్చొని తనకు ఏమైంది, బంధువులందరూ ఎందుకు వచ్చారు అని అడగడంతో అందరూ ఆశ్చర్యపోయారు. కొన్ని గంటల పాటు తాను దైవ సన్నిధిలో ఉన్నానని, అమ్మవారు నాగదేవత రూపంలో తనకు దర్శనమిచ్చి తనను తిరిగి ఆరోగ్యవంతంగా చేసిందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆయన సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడంతోపాటు ఆలయాన్ని దినదిన ప్రవర్తమానంగా అభివృద్ధి చేస్తూ వస్తున్నారు. కోటిపడగల సంతాన నాగదేవతను దర్శించుకున్న భకుతల కోరిన కోర్కెలు తీరడంతో నిత్యం వందల సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు వస్తున్నారు. సంతానం కోసం అమ్మవారికి ముడుపులు కట్టే భక్తులందరికీ సంతాన భాగ్యం కలగడంతో ఈ ఆలయం కోటి పడగల సంతాన నాగదేవత ఆలయంగా ఎంతో ప్రసిద్ధి చెందింది. ఇలా సిద్దిపేట పట్టణంలోని కోటి పడగల సంతాన నాగదేవత భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతూ కోరిన కోరికలు తీరుస్తూ భక్తులకు సుఖసంతోషాలను ప్రసాదిస్తుంది. ఆలయ ఆవరణ అంతా నక్షత్ర వృక్షాలతో ఉండడం వల్ల ఇక్కడికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం, మానసిక ప్రశాంతత చేకూరుతుంది.



## సంపూర్ణ ఆరోగ్యానికి రన్నింగ్ చేయాలి

మొదటి పేజీ తరువాయి..

ఏదో ఒక శారీరక శ్రమ తప్పకుండా చేయాలన్నారు. పోలీస్ సిబ్బంది కూడా ఆరోగ్య పరిరక్షణకు పాటుపడాలన్నారు. హైదరాబాద్ అథ్లెటిక్ కోచ్ నిరంజన్ ఆధ్వర్యంలో రన్నింగ్‌లో మెలకువలు నేర్పించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల యువతీ యువకులు సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ వద్ద నమోదు చేసుకోవాలన్నారు. ఈ మెలకువలు ఆన్‌లైన్ ద్వారా అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తుల బాపురెడ్డి, ఏసిపి సురేందర్‌రెడ్డి, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ రఘుపతిరెడ్డి, సిఐ కృష్ణారెడ్డి, రవికుమార్, భాను ప్రకాష్, చేరాలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయతి వేడుకలు



దౌల్తాబాద్, ఆగస్టు 20, మనం న్యూస్ః మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 79వ జయంతి వేడుకలు ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశానికి గొప్ప పేరు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గొడుగుపల్లి మాజీ ఎంపిటిసి మద్దెల స్వామి, ఎస్సీ సెల్ బండారు లాలు, భద్రయ్య, మల్లారెడ్డి, పంజా రమేష్, యాదగిరి, సత్తయ్య, మహేష్, స్వామి పాల్గొన్నారు.

## మోడీ పాలనను ప్రతి ఇంటికి చేర్చాలి

### కేసీఆర్ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### పార్టీ బలోపేతానికి చర్యలు

### మొహలీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది



హుస్నాబాద్,ఆగస్టు 20,(మనం న్యూస్)ః ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలనను ప్రతి ఇంటికి వివరించేలా కార్యకర్తలు పని చేయాలని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మొహలీ నియోజకవర్గ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే ప్రవాస యోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో ఆదివారం బీజేపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బొమ్మ శ్రీరాం చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిలు స్వాగతం పలికారు. ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మొహలి ఎమ్మెల్యే శశాంక్ త్రివేది మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పట్టుదలతో పని చేసి రాబోయే ఎన్నికల్లో హుస్నాబాద్ గడ్డ పై బీజేపీ జెండాను ఎగురవేయాలని ఆయన కోరారు. సీఎం కేసీఆర్ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటి ఇంటికి వివరించి ఒక్క సారి బీజేపీకి అవకాశం ఇచ్చి చూడాలంటూ ప్రజలను కోరాలని ఆయన సూచించారు. నేటి నుండి నియోజ కవర్గంలోని పట్టణ కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో పర్యటిస్తానాని ఆయన తెలిపారు. బీజేపీ పార్టీ బలోపేతం కోసం అన్ని చర్యలు చేపడుతున్నామని ఆయన స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జాయింట్ కన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, సెన్సార్ బోర్డు మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, కోమటి స్వర్ణలత, మ్యాదరబోయిన వేణుయాదవ్, నియోజకవర్గ నాయకులు, ఆయా మండలాల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



# వచ్చేది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వమే




## -దొరల అహంకారం అంతమే మా లక్ష్యం
## -కాంగ్రెస్ జిల్లా ఓబిసి సెల్ ఛైర్మన్ డా. సూర్యచంద్రవర్మ

సిద్దిపేట, ఆగస్టు 20, మనం న్యూస్ ప్రతినిధిః రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఏర్పడబోయేది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వమేనని జిల్లా ఓబిసి సెల్ ఛైర్మన్ డా. సూర్యచంద్రవర్మ అన్నారు. అవినీతిలో కూరుకుపోయి దొర అహంకారాన్ని ప్రదర్శిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ఇక నూకలు చెల్లాయన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికీ తెలంగాణలో అధికారం చేపట్టబోతుందన్నారు. ఆదివారంనాడు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల టిపిసిసి మైనార్టీ కార్యదర్శిగా ఎంపికైన మహ్మద్ అర్షద్, సెక్రటరీ సిరాజ్, డిసిసి సేవాదళ్ జనరల్ సెక్రటరీ మోతె కుమారస్వామిలను సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ సెల్ కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డితో కలిసి మాట్లాడతూ ఎన్నికలు వస్తున్నాయంటే జిమ్మిక్కులకు తెర లేపడం కేసీఆర్‌కు అలవాటే అన్నారు. రుణమాఫీ, గృహ లక్ష్మి, బిసిబంధు, ఇవన్నీ ఎన్నికల స్టంట్‌లో భాగమే అన్నారు. రాష్ట్ర ఖజానాను కాసులతో గళగళా నింపే మద్యం టెండర్లను మరో మూడు నెలల గడువు ఉండగానే 15 రోజుల గడువు ఇచ్చి దరఖాస్తులు తీసుకున్న ప్రభుత్వం గృహ లక్ష్మి దరఖాస్తులకు కేవలం మూడే రోజులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అకాల వర్షాలతో నష్టపోయిన ఏ ఒక్క రైతుకు నష్టపరిహారం అందించ లేదన్నారు. ఈనెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి బరిలో నిలవనున్న ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తాను కూడా టికెట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి సిద్దిపేటలో బలమైన క్యాడర్ ఉందని, అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తానన్నారు.




# ప్రభాకర్‌రెడ్డి ఘన విజయం సాధించడం ఖాయం

### ఎంపికి స్వాగతం పలకడానికి దుబ్బాక తరలి రావాలి
### మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



తొగుట, ఆగస్టు 20, మనం న్యూస్ః దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపి కొత్త ప్రభా కర్‌రెడ్డికి సీఎం కేసీఆర్ అవకా శం ఇవ్వడం పట్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీ డిపల్లి రాంరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నేడు ఎంపి ప్రభాకర్ రెడ్డి దుబ్బాకకు రానున్న సం దర్భంగా ఘన స్వాగతం పలకడానికి తొగుట మండల బిఆర్ఎస్ నాయకులు , ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున దుబ్బాక తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. రెండుమార్లు ఎంపిగా పని చేస్తూ ప్రజల కోసం సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల సహకరాంతో దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తూ అభివృద్ధి , సంక్షేమంలో ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ప్రభాకర్‌రెడ్డి ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ప్రభాకర్‌రెడ్డిని దుబ్బాక అభ్యర్థిగా ప్రకటి ంచినందున నేడు మధ్యాహ్నం 12 గంటలకు హబ్సిపూర్ నుండి దుబ్బాక వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

# మృతుని కుటుంబానికి బీజేపి నాయకుల చేయూత



మిరుదొడ్డి, ఆగస్టు 20, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల పరిధిలోని లక్ష్మీనగర్‌గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పుట్ట కుమార్ కుటుంబాన్ని బీజేపి నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా బీజేపి నాయకులు మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశాల మేరకు అనారోగ్యంతో మృతి చెందిన పుట్ట కుమార్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయంగా బియ్యం అందజేయడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలకు అండగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం ఉపాధ్యక్షులు నవీన్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కర్, సీనియర్ నాయకులు హనుమంతు, కార్యవర్గ సభ్యులు భాస్కర్ తదితరులు ఉన్నారు.



# మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

### భారీ ర్యాలీతో స్వాగతం
### పలికిన బిఆర్ఎస్ కార్యకర్తలు

కొమురవెల్లి, ఆగస్టు 20, మనం న్యూస్ః కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని ఆదివారం రోజున ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకున్నారు. మల్లన్నను దర్శించు కునేందుకు విచ్చేసిన ఎమ్మెల్సీకి ఆలయ అధికారి బాలాజీ, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి, చేర్యాల ప్రాంత బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కారు బోల్తాపడి ఒకరి మృతి



కొండపాక, ఆగస్టు 20, మనం న్యూస్ః అతి వేగంగా వచ్చిన కారు ప్రమాదవశాత్తు బోల్తాపడడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం కుకునూరుపల్లి రాజీవ్ రహదారిపై చోటు చేసుకుంది. కుకునూరుపల్లి ఎస్ఐ పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు జిల్లా ఏ.ఎస్.పేట మండలం అంబ సాహెబ్ గ్రామానికి చెందిన గంగపట్నం వంశీ (25) అనే యువకుడు హైదరాబాద్‌లోని అమేజాన్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. సెలవు రోజుల్లో తన కారు కిరాయికి వెళ్తాడు. ఇదే క్రమంలో శనివారం సాయంత్రం మంచిర్యాలకు కిరాయి వెళ్లాడు. ఆదివారం ఉదయం తిరిగి హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో అతివేగంగా, అజాగ్రత్తగా వెళ్తున్న కారు కుకునూరుపల్లి వద్ద రాజీవ్ రహదారిపై డివైడర్ పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకని డివైడర్‌కు అవతలి వైపు రోడ్డుపై పల్టీ కొట్టింది. దీంతో కారు నడుపుతున్న వంశీ అక్కడికక్కడే మృతి చెందారు. కారు రోడ్డుపై పడడంతో ఉదయం కొద్దిసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టి మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వంశీ భార్య వెంకట సత్యవతి ఫిర్యాదు మేరకు కుకునూరుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నేటి బిఆర్ఎస్ బైక్ ర్యాలీని విజయవంతం చేయండి



మిరుదొడ్డి, ఆగస్టు 20, మనం న్యూస్ః నేడు హబ్సిపూర్ నుండి దుబ్బాక వరకు నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు గొట్టం రాధాకృష్ణ అన్నారు. ఆదివారం మిరుదొడ్డి విలేకర్లతో మాట్లాడుతూ కొత్త ప్రభాకర్‌రెడ్డికి టికెట్ ప్రకటించడంతో మిరుదొడ్డి ఉమ్మడి మండలం నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. నిర్వహించే ర్యాలీలో టీఆర్ఎస్ కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ అధ్యక్షులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అధిక సంఖ్యలో హాజరై కొత్త ప్రభాకర్‌రెడ్డికి స్వాగతం పలకాలన్నారు.

# భావి తరాలకు బంగారు బాటలు వేసిన మహనీయుడు రాజీవ్‌గాంధీ



బెజ్జంకి, ఆగస్టు 20, మనం న్యూస్ః భారతదేశంలో ఐటి రంగానికి పునాదులు వేసి పంచా యతీరాజ్ వ్యవస్థను తీసుకు వచ్చి జాతీయ విద్యా విధానాన్ని ప్రకటించి భావి తరాలకు బంగారు బాటలు వేశాడని సిద్దిపేట ఎస్సీ సెల్ జిల్లా ఉపా ధ్యక్షులు మైల ప్రభాకర్ అన్నారు. ఆదివారం రోజున రాజీవ్‌గాంధీ జయంతి సం దర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మహిళల (విడాకుల హక్కుల పరిరక్షణ) చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నించారన్నారు. సాంప్రదాయ సోషలిజానికి వ్యతిరేకంగా ఆర్థిక, శాస్త్రీయ సహకారాన్ని విస్తరించారన్నారు. దేశ యువతకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రొడ్డ మల్లేశం, బీజేపి మండల ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు మండల అధికార ప్రతినిధి జనగాం శంకర్, బెజ్జంకి పట్టణ అధ్యక్షులు బండిపల్లి రాజు, సీనయర్ నాయకులు శీలం నర్సయ్య, బుర్ర తిరుపతి, దానగొండ శరత్, లక్ష్మీపూర్ గ్రామశాఖ అధ్యక్షులు రెడ్డి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే..మహాభాగ్యం

### ప్రతి రోజు 30 నిమిషాలు వాకింగ్ చేయాలి

### కమలమ్మ ట్రస్టు చైర్మన్ గవ్వ వంశీధర్‌రెడ్డి

కోహెడ,ఆగస్టు 20,(మనం న్యూస్): రోజువారి విధులనూ నిర్వర్తించడానికి మనకు కావలసింది ఆరోగ్యవంతమైన శరీరం. దేహం రోగాల కుప్పగా మారితే మనం ఏ పనీ చేయలేం, మరేదీ సాధించలేం. శరీరం, ఆరోగ్యంగా, బలంగా ఉండటానికే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు గవ్వ వంశీధర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కెల్విన్ హస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిభిరాన్ని గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు





వ్యవస్థాపక అధ్యక్షుడు గవ్వ వంశీధర్‌రెడ్డి, కెల్విన్ హస్పిటల్ చైర్మన్ డా.చింతల సురేశ్‌లు ప్రారంభించారు. ఆనంతరం వారు మాట్లాడుతూ కోహెడ మండల ప్రజలకు మెరుగైన వైద్యం, వైద్య సలహాలు అందించడానికే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైద్య శిబిరంలో గుండె పరీక్ష, ఈసీజీ, టూడి ఎకో, బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించామని వారు తెలిపారు. ఆరోగ్యమే మహభాగ్యం అంటే ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ప్రతి రోజు 30 నిమిషాల పాటు వాకింగ్ చేస్తే ప్రజలకు ఎటువంటి రోగాలు దరిచేరవు అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.గౌతమ్ తిరుకోవెల, డా.వేణు, డా.సప్తరుషి, డా.ప్రశాంత్, ఆసుపత్రి వైద్య సిబ్బంది, కోనవేని బాలకిషన్, నిషాని సంపత్, పూసల రాజశేఖర్, ములుగురి హరికృష్ణ, సామాజిక కార్యకర్త వలుస సుభాష్, కమలమ్మ చారిటబుల్ ట్రస్టు సభ్యులు, తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి గ్రామసేవా కమిటీ ఆపన్నహస్తం

### కుటుంబానికి రూ.15 వేల ఆర్ధిక సాయం



తొగుట, ఆగస్టు 20, మనం న్యూస్: ఎంతోమంది నిరుపేదలు ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూతనిస్తున్న పెద్ద మాసంపల్లి గ్రామ సేవా కమిటీ వారు గ్రామానికి చెందిన కాస యాదగిరి ఈనెల 8న మర ణించగా గ్రామ యువత తోటి మిత్రుని కుటుంబానికి అండగా నిలబడి ఆదివారం మృతుని కుటుంబ సభ్యులకు రూ. 15 వేల ఆర్ధిక సాయం అందించి ఉదారతను చాటుకున్నారు. ఈస ందర్భంగా గ్రామ సేవా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పెద్ద మాసంపల్లి గ్రామంలో నిస్వార్థమైన హృదయాలతో ఏర్పరచుకున్న సేవా కమిటీ ఏర్పాటు చేసి సభ్యులు కష్టార్జితంలో కొంతశాతం గ్రామ సేవా కమిటీకి వెచ్చించడం జరుగుతుందని, గ్రామంలోని యువకులు, పెద్దలు ఎక్కడ ఆపద ఉంటే అక్కడ పెద్ద మాసంపల్లి సేవా కమిటీ ద్వారా సేవలు అందజేస్తున్నామన్నారు. మానవసేవే మాధవసేవ అన్న నినాదంతో తమ గ్రామ సేవా కమిటీ ముందుకు సాగుతుందన్నారు.

## దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థిగా కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రకటన

### శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



మిరుదొడ్డి, ఆగస్టు 20, మనం న్యూస్: దుబ్బాక ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కొత్త ప్రభాకర్‌రెడ్డి పేరు ప్రకటించడంతో అక్బర్‌పేట భూంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి, పిఎసిఎస్ ఛైర్మన్ కైలాష్‌లు ఆదివారం కొత్త ప్రభాకర్‌రెడ్డిని పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక వస్తున్న సందర్భంగా హబ్సిపూర్ నుండి దుబ్బాక వరకు స్వాగత ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పరామర్శ



కొండపాక, ఆగస్టు 20, మనం న్యూస్: కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నరసింహులు తల్లి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శిం చారు. ఆయన వెంట రవీంద్రనగర్ సర్పంచ్ లింగారావు, కుకునూ రుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరూపాక శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి అంజయ్య, వేణు, జక్కుల నర్సింలు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ గడ్డ పై కాషాయ జెండాను ఎగురవేస్తాం

### మోడీ సంక్షేమ పథకాలను ఇంటి ఇంటికి తెలపాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జేఎస్ఆర్




హుస్నాబాద్,ఆగస్టు 20,(మనం న్యూస్): హుస్నాబాద్ గడ్డ పై కాషాయ జెండాను ఎగురవేస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి(జేఎస్ఆర్) ధీమా వ్యక్తం చేసారు. అక్కనపేట మండలానికి చెందిన పలువురి నాయకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి పట్టణ కేంద్రంలోని జేఎస్ఆర్ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా జేఎస్ఆర్ మాట్లాడుతూ బీజేపీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో బీజేపీ పార్టీలోకి అధికంగా చేరికలు ఉంటాయని ఆయన స్పష్టం చేసారు. మోడీ సంక్షేమ పథకాలను ఆకర్షితులై బీజేపీ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలి పారు. బీఆర్ఎస్ పాలన నుండి ప్రజలు విముక్తి కోరుకుంటు న్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యా ర్థి సంఘం రాష్ట ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, గుగులోతు తిరుపతి నాయక్, గుగులోతు చాపనాయక్, భూక్య శ్రీను, భూక్య విజయ్, భూక్య దుద్యా నాయక్, భూక్య సక్రు, గుగులోతు బిక్యా, గుగులోతు భీమా, సంపంగి సమ్మయ్య, సంపంగి రాజు, సంపంగి అనిల్, సాంబరాజు, తదితరులున్నారు.



## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

జిన్నారం, ఆగస్టు 20, మనం న్యూస్: జిన్నారం మండ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడతూ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ భారతదేశానికి చేసిన సేవలు చరిత్ర లో నిలిచిపోతాయన్నారు. ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థలో దేశాన్ని ముందుకు నడిపిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకే దక్కిందని కొనియాడారు. యువత రాజీవ్‌గాంధీని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి పథంలో ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సోలక్‌పల్లి సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపిపి గంగు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జయప్రకాష్, సత్యనారాయణ, రాజు గౌడ్, నాయకోటి లక్ష్మణ్, రాజగోపాల్‌రెడ్డి, నాగరాజు, నల్తూరు ఉప సర్పంచ్ రమేష్, పర్వతాలు, దుర్గేష్, గోపాల్‌రెడ్డి, సయ్యద్ రాహుల్, బోయిని గోపాల్, కుమార్, శివానగర్ నర్సింలు, పొట్ట సుధాకర్ యాదవ్, ఆది బాల్‌రాజు, శ్రీనివాస్, అన్నారం సాయిలు, రాములు గౌడ్, పల్నాటి భాస్కర్, యనగండ్ల నరేందర్, విష్ణుమూర్తితోపాటు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను కాపాడేందుకు
# బీఆర్ఎస్‌పై తిరగబడాలి

## మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయం

సంగారెడ్డి, ఆగస్టు 20, మనం న్యూస్‌: ప్రభుత్వ భూములను అమ్ముకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వంపై తిరగబడి ప్రజలు భూములను కాపాడుకోవాలని, అమరుల త్యాగాలు, ఉద్యమకారుల ఆకాంక్షల కోసం ఉవ్వెత్తున తెలంగాణ బచావో ఉద్యమానికి సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయం అన్నారు. ఆదివారం కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ శివారులోని శ్రీకృష్ణ బాంక్వెట్ హాల్‌లో జాక్ స్టేట్ కో కన్వీనర్ పాత దొడ్డి తుల్జారెడ్డి అధ్యక్షతన తెలంగాణ అమరుల ఆశయ సాధన తుది దశ పోరాటంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరుల త్యాగాలు ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరేందుకు వంద రోజుల ప్రణాళికను తయారు చేసి ప్రతి





నియోజకవర్గం, మండలాల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ఉద్యమకారులకు జరిగిన అన్యాయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. వైస్ చైర్మన్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన అమరులను ఉద్యమకారులను పూర్తిగా మరిచి అమరుల కుటుంబాలను, ఉద్యమకారుల కుటుంబాలను అన్యాయం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని విమర్శించారు. ఒక కుటుంబం చేతిలో రాష్ట్రం బంధీ అయిందని, ప్రజలు పిడికిలి బిగించి కుటుంబ పాలనను బొంద పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జాక్ కో కన్వీనర్ తుల్జారెడ్డి, బీజేపి అసెంబ్లీ ఇంచార్జ్ దేశపాండే, ఐఎన్‌టియు జిల్లా అధ్యక్షులు నర్సింహారెడ్డి, ఉద్యమకారులు యుగంధర్, రాములు, శివకుమార్, లాజర్, మురళీధర్ దే పాండే, రాంరెడ్డి, ఆర్. లక్ష్మి , నర్సింగరావు, రాచిరెడ్డి, సత్తయ్య యాదవ్, అరుణ, డప్పు రాజు, బిఎస్సీ నాయకులు మల్లయ్య పాల్గొన్నారు.

## జనగామ టికెట్ నాకు కేటాయించండి

### మంత్రి హరీష్‌రావును కలిసిన ఆప్కో మాజీ చైర్మన్ శ్రీరాములు



చేర్యాల, ఆగస్టు 20, మనం న్యూస్‌: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ తరుపున తాను టికెట్ ఆశిస్తున్నట్లు ఆప్కో మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మండల శ్రీరాములు అన్నారు. బిసి వర్గానికి చెందిన ఆయనకు జనగామ టికెట్ ఇవ్వాలని కోరుతూ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ఆదివారం ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. గతంలో వివిధ హోదాల్లో తాను ప్రజల కోసం పని చేసిన అనుభవం ఉందని, జనగామ, చేర్యాల ప్రాంతాల రాజకీయ పరిస్థితులు, ప్రజా అవసరాలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉన్నానని, జనగామ నుండి టికెట్ కేటాయిస్తే గెలిచి వస్తానని చెప్పినట్లు మండల శ్రీరాములు పేర్కొన్నారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన మంత్రి హరీష్‌రావు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తానని మంత్రి హరీష్‌రావు చెప్పినట్లు మండల శ్రీరాములు తెలిపారు.

## సీఎం కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాలి

### ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి



చేర్యాల, ఆగస్టు 20, మనం న్యూస్‌: సీఎం కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కళ్యాణ గార్డెన్స్‌లో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకొని సీఎం కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాలని వేడుకున్నానన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకానికి రూ. 5 లక్షలు మంజూరు చేయాలి



కొండపాక, ఆగస్టు 20, మనం న్యూస్‌: ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం కేటాయించి ఇల్లు కట్టుకోవడానికి గృహలక్ష్మి పథకం కింద రూ. 5 లక్షలు ఇవ్వాలని సిపియం కొండపాక మండల కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం సిపియం కొండపాక మండల కమిటీ సమావేశం విశ్వనాథ్‌పల్లి, రవీంద్రనగర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు అమ్ముల బాల్‌నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకాన్ని రూ.3 లక్షలు కాకుండా అర్హులైన వారికి రూ.5 లక్షలు కేటాయించాలని, ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. దళితబంధు, బిసి బంధుకు అర్హులైన పేదలను గుర్తించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాటోజు రవీంద్రచారి, మండల కమిటీ సభ్యులు కొమురవెల్లి కనకయ్య, కనకాచారి, ప్రభాకర్, శ్రీనివాస్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 20, మనం న్యూస్‌: రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా సిద్దిపేట పొన్నాల వద్ద ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగించేలా పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పదేండ్ల కాలంలో బీజేపి, బిఆర్ఎస్‌తో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారన్నారు. కావున తెలంగాణ అభివృద్ధి జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ఇందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సంసిద్ధులై సైనికుల్లా సమిష్టి కృషితో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, నాయకులు బొమ్మల యాదగిరి, గంప మహేందర్, సూర్యవర్మ, విరూపాక శ్రీనివాస్‌రెడ్డి, నాయిని నరసింహారెడ్డి, తప్పెట శంకర్, రాములు, పుల్లూరు కనకయ్య, గ్యాదరి మధు, గయసుద్దీన్, లింగారావు, స్వామి, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ మహారాష్ట్ర ఇంచార్జ్ వంశీధర్‌రావును కలిసిన బీరయ్య యాదవ్

సంగారెడ్డి, ఆగస్టు 20, మనం న్యూస్‌: మహారాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్‌గా నియమితులైన కల్వకుంట్ల వంశీధర్‌రావును ఆదివారం రోజున బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు బీరయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో ఇంచార్జ్ వంశీధర్ సమన్వయంలో బిఆర్ఎస్ శరవేగంగా విస్తరిస్తుందన్నారు. మహారాష్ట్ర రాజకీయ చిత్రంలో బిఆర్ఎస్ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌లేని ప్రభుత్వం మహారాష్ట్రలో ఏర్పడని, మహారాష్ట్రంలో ముఖ్యంగా రైతులు, దళితులు, మైనార్టీలు, వెనుకబడిన వారు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదం మహారాష్ట్ర రాజకీయాల్లో సునామీ సృష్టిస్తుందన్నారు. ప్రతి రోజు మహారాష్ట్ర ఎంపిలు, ఎమ్మెల్యేలు, కార్పోరేటర్‌లు తదితరులు తెలంగాణ భవన్‌కు వచ్చి కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరుతున్నారన్నారు. మహారాష్ట్ర ఇంచార్జ్‌గా నియమితులైన కల్వకుంట్ల వంశీధర్‌రావు సమన్వయంతో సమీప భవిష్యత్‌లో బిఆర్ఎస్ పార్టీ మహారాష్ట్రలో కీలక రాజకీయ శక్తిగా ఎదుగుతుందని ఆశిస్తున్నామన్నారు.

# బీజేపి పార్టీకి నావంతుగా ఎనలేని కృషి

## -సహకరించిన ఆత్మీయులందరికీ ధన్యవాదాలు

## -త్వరలోనే పార్టీ మార్పుపై ప్రకటన

## -బీజేపి సీనియర్ నాయకులు నెవూరి కరుణాకర్‌రెడ్డి

సిద్దిపేట, ఆగస్టు 20, మనం న్యూస్ ప్రతినిధిః దుబ్బాక నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం, నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేసేందుకు గత ఆరు సంవత్సరాలుగా ఎంతగానో కృషి చేశానని బీజేపి సీనియర్ నాయకులు నెవూరి కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కానీ గత కొద్ది రోజులుగా పార్టీ విధివిధానాలు, పార్టీలో నాయకులు అవలంభిస్తున్న పద్ధతులు చూస్తుంటే ఇకపై రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడం కష్టమైన పని అని





భావిస్తున్నానన్నారు. ఇంత కాలం పార్టీకి విధేయుడనై పార్టీ బలోపేతం కోసం కృషి చేశానని, ఇందుకు సహకరించిన ఆత్మీయులకు, శ్రేయోభిలాషులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. కానీ నేడు ఇంత జరుగుతున్నా పార్టీలోని కార్యకర్తలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని, పార్టీ కోసం పని చేసిన వారిని గుర్తించకపోవడం ఎంతగానో బాధిస్తుందన్నారు. అంతేకాకుండా పార్టీలో సీనియర్ల పద్ధతి చూస్తుంటే ఎంతో బాధగా ఉందని, తనతోపాటు పార్టీ పటిష్టతకు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, ఆత్మీయులకు ధన్యవాదాలు తెలుపుతున్నా నన్నారు. కానీ తాను పార్టీలో చోటు చేసుకుంటున్న సంఘటనల దృష్ట్యా శ్రేయోభిలాషులు, ఆత్మీయుల సలహాతో త్వరలో పార్టీని మారబోతున్నాన న్నారు. అంతేకాకుండా పార్టీ కోసం పని చేసిన తన పరిస్థితే ఈ విధంగా ఒక సామాన్య కార్యకర్త పరిస్థితి ఏమిటో బీజేపి పార్టీలో అర్థమైందన్నారు. కావున పార్టీ ఉన్నత నాయకులు, అధిష్టానం అన్యదా భావించవద్దని, త్వరలోనే పార్టీ మార్పుపై ప్రకటన చేస్తానన్నారు.



## ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

### ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి

పాపన్నపేట, ఆగస్టు 20, మనం న్యూస్ః ప్రాణం విలువ వెల కట్టలేనిదని, వాహనాలు నడిపే సమయాల్లో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లయితే ప్రమాదాలను నివారించవచ్చని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పాపన్నపేట మండల పరిధి లోని లక్ష్మీనగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో భాగంగా మండలానికి చెందిన యువకులకు డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలన్నారు. లైసెన్స్ వల్ల బహుళ ప్రయోజనాలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి విష్ణువర్ధన్‌రెడ్డి, ఏడుపాయల దేవస్థానం ఛైర్మన్ బాలా గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషాతోపాటు పాల్గొన్నారు.

## ఆర్మీకి ఎంపికైన యువకుడు

### సఫాయి కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న తల్లి



దౌల్తాబాద్, ఆగస్టు 20, మనం న్యూస్ః చిన్న నాటి నుండి దేశ సేవ చేయాలనే పట్టుదలతో చదివి సఫాయి కార్మికురాలి కుమారుడు నేడు ఆర్మీకి ఎంపికయ్యాడు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన దేశ భద్రత జవాన్ రాత పరీక్షలో దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనా యపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి రమేష్ పట్టులతో ఆర్మీ ఉద్యోగం సాధించాడు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. దేశ రక్షణ కోసం వెళ్లడం గ్రామానికి ఎంతో గర్వకారణమన్నారు. ఈ సంరదృంగా సర్పంచ్ సురేందర్‌రెడ్డి తదితరులు రమేష్‌ను అభినందించారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డు అందుకున్న సతీష్

### మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా అవార్డు స్వీకరణ



సిద్దిపేట, ఆగస్టు 20, మనం న్యూస్ ప్రతినిధిః మన జీవితంలో జరిగే సంఘటనలను ఎప్పటికీ గుర్తుండిపోయేలా మధుర స్మృతులుగా నిలిపేందుకు దోహదపడేవి ఫోటోలు. ఆ ఫోటోలను తీయడం ఒక కళ. ఎన్నో సందర్భాల్లో వివిధ రకాల ఫోటోలు తీసినప్పటికీ కొన్ని ఫోటోలు మాత్రం చాలా మందికి ఎంతో ప్రత్యేకంగా నిలుస్తుంటాయి. అందులో భాగంగానే సాక్షి జర్నలిస్టు ఫోటోగ్రాఫర్ కె. సతీష్ తీసిన ఒక చిత్రం ఉత్తమ ఫోటోగ్రఫీ చిత్రానికి ఎంపికైంది. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీల్లో సిద్దిపేట సాక్షి ఫోటో జర్నలిస్టు కె. సతీష్ తీసిన ఫోటో ఉత్తమ ఫోటోగా ఎంపికైంది. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ఉత్తమ ఫోటోగ్రాఫర్‌గా సతీష్ అవార్డు అందుకున్నారు. కాగా సతీష్ వరుసగా మూడవసారి ఉత్తమ ఫోటో అవార్డు అందుకోవడం పట్ల మంత్రి హరీష్‌రావు సతీష్‌ను అభినందించారు.



## రోడ్డు మంజూరు పట్ల ఎంపి ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు

### సర్పంచ్ చిత్తారి గౌడ్

దౌల్తాబాద్, ఆగస్టు 20, మనం న్యూస్ః ఎన్నో సంవత్సరాల నుండి రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న గ్రామస్తుల కోరిక మేరకు ఉప్పర్‌పల్లి నుండి సమ్మక్క సారక్క వరకు రోడ్డు మంజూరు చేసినందుకు ఎంపి ప్రభాకర్‌రెడ్డిని కలిసి సర్పంచ్ చిత్తారి గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రజలు రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి అడిగిన వెంటనే రోడ్డు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని వారికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపిపి శేఖర్‌రెడ్డి, రైతు సంరక్షణ సమితి అధ్యక్షులు ఇప్ప దయాకర్, ఏఎంసి డైరెక్టర్ నాగరాజు గౌడ్, ఉప సర్పంచ్ రేణుక రాములు, గ్రామ కో ఆప్షన్ సభ్యులు నరసింహారావు, గొల్ల రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌వైపే అన్ని రంగాల కార్మికులు

### బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు పిండి అరవింద్




సిద్దిపేట రూరల్, ఆగస్టు 20, మనం న్యూస్ః సిద్దిపేట జిల్లాలోని ఆయా రంగాల కార్మికులందరూ బిఆర్ఎస్ వైపు ఉంటారని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు పిండి అరవింద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో బిఆర్‌టియు జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే అన్ని కార్మిక సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించి మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు రెండు వేల మందితో జిల్లా మహాసభ ఏర్పాటు చేసి కార్మికు లంతా బిఆర్ఎస్ వైపే ఉన్నారని నిరూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బండారి నర్సింలు, దుర్గం శ్రీనివాస్, పయ్యావుల రాజయ్య, యాదయ్య, సంజీవులు, శోభన్, బాలు, బైకడి శ్రీను, సాజిద్, ఆర్‌పి శ్రీమతి, గెల్లు శ్రీనుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సొంత ఖర్చుతో యువతకు లెర్నింగ్ లైసెన్స్

### అందించిన సర్పంచ్ లావణ్య నరసింహారెడ్డి

దౌల్తాబాద్, ఆగస్టు 20, మనం న్యూస్ః యువతీ యువకులకు ఎమ్మెల్యే రఘునందన్‌రావు సొంత ఖర్చులతో లెర్నింగ్ లైసెన్స్‌ను అందిస్తున్నారని సర్పంచ్ లావణ నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దీపాయంపల్లి గ్రామంలో యువతీ యువకులకు ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశానుసారం లెర్నింగ్‌ను అందజేశామన్నారు. దుబ్బాకలో ఎమ్మెల్యేగా గెలిచిన రెండున్నరేళ్ల నుండి నియోజకవర్గానికి ఎంతో ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి, ప్రభాకర్‌రెడ్డి, కుమార్ తోపాటు యువకులు పాల్గొన్నారు.



# రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

### ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారు

### టిపిసిసి అధికార ప్రతినిధి కత్తి కార్తీక

దుబ్బాక, ఆగస్టు 20, మనం న్యూస్ః ఇందిరమ్మ కలలుగన్న రాజ్యాం రావాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని టిపిసిసి అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్ అన్నారు. ఆదివారం రాజీవ్‌గాంధీ 79వ జయంతిని సందర్భంగా కత్తి కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో





కంటి వైద్య శిభిరం నిర్వహించారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువుకున్నపుడే దేశం, రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. దేశ ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారని, ఐటి రంగాన్ని దేశానికి తీసుకువచ్చిన ఘనత రాజీవ్‌గాంధీదే అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తే రూ.500లకే గాయస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. గత కాంగ్రెస్




హయాంలో ఇచ్చిన పథకాలను ఆమె గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున తాను పోటీ చేయడం జరుగుతుందని, బిసి బిడ్డగా తనను ఆదరించి గెలిపించినట్లయితే దుబ్బాక రూపురేఖలు మారుస్తానన్నారు. బీడి కార్మికులకు, ఒంటరి మహిళలకు ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి రూ. 4 వేల పెన్షన్ ఇస్తామని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ , విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తామన్నారు. అనంతరం వైద్య సిబ్బందిని సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త దేవిరెడ్డి, సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాస్, సాయగౌడ్, జలంధర్, కృష్ణారెడ్డి, ఆమోస్, మల్లేశం, ఐరేని సాయితేజ గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు

### ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా వలసలు

జగదేవ్‌పూర్, ఆగస్టు 20, మనం న్యూస్ః గజ్వేల్ నియోజకవర్గంలోని జగదేవ్‌పూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లోకి భారీగా వలసలు జరుగుతున్నాయి. తాజాగా జగదేవ్‌పూర్ కాంగ్రెస్ మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గ్యార రతన్, గోపాల్‌పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు పైసా స్వామి, ధర్మారం గ్రామ నాయకులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, ధర్మారం సర్పంచ్ పిట్టల రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జుర్రు ఐలయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. వివిధ సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గత ప్రభుత్వాలు వారి రాజకీయ లబ్ధి కోసమే పాటుపడ్డాయని, తెలంగాణ ఏర్పడినతర్వాత సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాలను ఆర్థికంగా బలోపేతం



చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పనిగట్ల శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, పిట్టల రాజు, సర్పంచ్ జుర్రు ఐలయ్య, లక్ష్మణ్, మారగాని కృష్ణ, సుధాకర్, గజం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లోకి బీజేపి, కాంగ్రెస్ నుండి వలసలు

గజ్వేల్, ఆగస్టు 20, మనం న్యూస్ః వర్గల్ మండలంలోని మీనాజీపేట గ్రామానికి చెందిన బీజేపి, కాంగ్రెస్ నాయకులు ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి సమక్షంలో గజ్వేల్‌లోని మినీ క్యాంప్ కార్యాలయంలో ఆయన సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన ఆమట్లాడుత సీఎం కేసీఆర్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. తెలంగాణ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. పార్టీలో చేరిన వారిలో కుమ్మరి మధు, కుమ్మరి లక్ష్మయ్య, కుమ్మరి శ్రీకాంత్, నవీన్, గణేష్, చాకలి బిక్షపతి, కందుకూరి నాగరాజు, విగ్నేష్, రాముని సహదేవ్, దరిపల్లి అజయ్, , నవీన్, తపాల నవీన్ తదితరులు చేరగా, సర్పంచ్ సత్యం యాదవ్,ఏఎంసి డైరెక్టర్ కుమార్ యాదవ్, పిఏసిఎస్ డైరెక్టర్ కీసర యాదగిరి, సీనియర్ నాయకులు నగేష్‌లు పాల్గొన్నారు.

# మంత్రాల నెపంతో వ్యక్తిపై దాడి

### తొమ్మిది మందిపై కేసు నమోదు

### కరీంనగర్ సెంట్రల్ జైల్‌కు పంపినట్లు తెలిపిన ఎస్ఐ గంగరాజు




దుబ్బాక టౌన్, ఆగస్టు 20, మనం న్యూస్ః మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో తొమ్మిది మందిని రిమాండ్ చేసి కరీంనగర్ సెంట్రల్ జైల్‌కు తరలించినట్లు దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపారు. దుబ్బాకలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హబ్సిపూర్‌కు చెందిన మిరుదొడ్డి నర్సింలు (45) అనే వ్యక్తి మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో అతడిపై అదే గ్రామానికి చెందిన తొమ్మిది మంది వ్యక్తులు ఈనెల 17వ తేదీన తనతో మాట్లాడాలని నర్సగల్ల మహిపాల్, నర్సగ్ల మైసయ్య, నర్సగల్ల ఎల్లం, నర్సగల్ల భూదయ్య, జోగు పోచయ్య, మల్లిబాబు, ఏర్పుల శ్యామ్, మల్లి స్వామి, ఏర్పుల పోచయ్యలు పిలిచి నర్సింలుపై దాడి చేసి హత్యాయత్నం చేశారు. ఈ ఘటనలో నర్సింలుకు గాయాలు కాగా అతడి కుమారుడు పరశురాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దాడి చేసిన వారిపై దర్యాప్తు చేసి తొమ్మిది మందిని శనివారం అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం మెజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు కరీంనగర్ సెంట్రల్ జైలుకు పంపినట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.



## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పరామర్శ

గజ్వేల్, ఆగస్టు 20, మనం న్యూస్ః గజ్వేల్ మండల పరిధిలోని అక్కారం గ్రామంలో మాజీ ఎంపిటిసి రాజు తండ్రి కమ్మరి నర్సయ్య అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు. అధైర్య పడవద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## ఈనెల 24న టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో గద్దర్ సంస్మరణ సభ

### గోడపత్రిక ఆవిష్కరించిన నాయకులు



గజ్వేల్, ఆగస్టు 20, మనం న్యూస్ః పీడిత ప్రజల గొంతుక, ప్రజా యుద్ధ నౌక గద్దర్ సంస్మరణ సభను టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన నిర్వహించనున్నట్లు గజ్వేల్ జోన్ కన్వీనర్ సుంచు నరేందర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం గద్దర్ సంస్మరణ సభ గోడ పత్రికను స్థానిక జోన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన సాయంత్రం 5 గంటలకు టివైఆర్ గార్డెన్‌లో నిర్వహించే గద్దర్ సంస్మరణ సభకు ప్రొ. కాశీం సార్, విమలక్కలు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. కావున ప్రజాస్వామికవాదులు, గద్దర్ అభిమానులు, ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రాంచంద్రం, రాష్ట్ర కౌన్సిలర్ రాజులు, కో కన్వీనర్ విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, ఆయా మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాపిరెడ్డి, సత్తయ్య, నాగభూషనం, యాదయ్య, రాజయ్య, సీనియర్ నాయకులు ఎల్లయ్య, మల్లయ్య, కర్ణాకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలి

## గద్దర్ సంస్మరణ సభలో తీర్మాణం

గజ్వేల్, ఆగస్టు 20, మనం న్యూస్ః మెతుకు సీమ బిడ్డ ప్రజాయుద్ధనౌక గద్దర్ పేరును మెదక్ జిల్లాకు పేరు పెట్టాలని గద్దర్ సంస్మరణ సభలో తీర్మానించారు. ఆదివారం గజ్వేల్ టిటిపిఎఫ్ ఉపాధ్యాయ భవన్‌లో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ సంస్మరణ సభను డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ట్యాంక్‌బండ్‌పై గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, గద్దర్ స్మృతివనం నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గద్దర్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు మాట్లాడుతూ పేద ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం గద్దర్ ఉద్యమించాడన్నారు. తన ఇంటి చుట్టూ పాలమూరు ప్రజలకు యాదమ్మ నగర్ వంటి మందికి సొంత ఇండ్ల నిర్మాణానికి కృషి చేశాడన్నారు.








అంబేద్కర్, బుద్ధుడి సిద్ధాంతాలను ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరిచాడని కొనియాడారు. అనంతరం డిబిఎఫ్ కార్యదర్శి శంకర్ మాటాల్డుతూ సమసమాజ నిర్మాణం కోసం పోరాడడమే గద్దర్‌కు నిజమైన నివాళి అవుతుందన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో గద్దర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ మనోహర్, నరేందర్, తుమ్మ కనకయ్య, మైస రాములు, కొడకండ్ల కిరణ్, సామాజిక కార్యకర్త ఉమర్ సుల్తానా, అఖిల భారత యాదవ మహాసఃఘం నాయకులు వెంకటేశం, దళిత ఉపాధ్యాయ సంఘం నాయకులు దమ్మని మల్లేశం, టిపిటిఎఫ్ నాయకులు రాజులు, కొడకండ్ల నర్సింలు, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, శేఖర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన మామిడి మోహన్‌రెడ్డి

దౌల్తాబాద్, ఆగస్టు 20, మనం న్యూస్ః ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్‌రెడ్డి ఆదివారం మండల పరిధిలోని గొడుగుపల్లి, ఇందప్రియాల్ గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మాజీ సర్పంచ్ కమ్మరి శ్రీనివాస్, నల్ల ఆంజనేయులు, గువ్వలేగి ఎల్లం సందీప్, దౌల్తాబాద్ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చింటు కుమార్, ఎంపిటిసి మల్లేశం, గొడుగుపల్లి గ్రామ బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మలని రాజు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా హనుమన్ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

## హాజరైన ప్రముఖులు

గజ్వేల్, ఆగస్టు 20, మనం న్యూస్ః గజ్వేల్ మండలం అహ్మదీపూర్‌లోని అతి పురాతనమైన అత్యంత మహిమ గల హనుమాన్ దేవాలయాన్ని పునర్నిర్మించి ఆదివారం రోజున వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు అహ్మదీపూర్‌లో జరుగుతున్న



శ్రీ హనుమాన్ దేవాలయ ప్రతిష్టకు ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మ, ఎఫ్డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎంపిపి అమరావతి, జెడ్పిటిసి పంగ మల్లేశం, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బెండె మధు, మార్కుక్ మండల అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కృష్ణ గౌడ్, గుంటుకు రాజులు హాజరై స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సాయిభార్గవ పంతులు, ఏఎంసి ఛైర్మన్ మాట్లాడుతూ రెండు వేల సంవత్సరాల క్రితం ఆలయంలో హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగిందని, ఈ ఆలయంలో 21 రోజులు ప్రదర్శనలు చేస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని పురాతన శాస్త్రాలు చెప్తున్నాయన్నారు. అనంతరం ప్రజలు, భక్తులకు పెద్ద ఎత్తున



వచ్చి స్వామి వారి ఆశీస్సులు పొందారు.

